ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
జయశంకర్
భూపాలపల్లి
ములుగు
బుధవారం 21 ఆగస్టు 2024



కోటంచ ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేలు గండ్ర, కేఆర్ నాగరాజు, ఎంపీ కావ్య

పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి



రామప్ప ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రులు జూపల్లి, సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు

- పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- మంత్రి సీతక్కతో కలిసి భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో పర్యటన
- ప్రముఖ ఆలయాలు, చెరువుల సందర్శన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎన్నో ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాంతాల కలబోత అయిన ఉమ్మడివరంగల్ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, అందుకు సీఎం రేవంత్‌రెడ్డి కూడా కట్టుబడి ఉన్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, వరంగల్ ఎంపీ కడియం కావ్య, భూపాలపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ, కె.ఆర్.నాగరాజుతో కలిసి మంగళవారం ఆయన భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని పలు ప్రముఖ ఆలయాలు, పర్యాటక ప్రాంతాలు, చెరువులను సందర్శించారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలు, చారిత్రక నిర్మాణాలు, దేవాలయాలు, జలాశయాలు, అటవీ ప్రాంతాలను పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేస్తామన్నారు. భూపాలపల్లి జిల్లా రేగొండ, గణపురం మండలాల్లోని పాండవుల గుట్ట, కోటగుళ్లు, కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి, బుగులోని వేంకటేశ్వరస్వామి ఆలయాలు, పాండవుల గుట్టలు, గణపసముద్రం చెరువును, ఫైలారం గుహలు, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప రామలింగేశ్వరస్వామి దేవాలయం, రామప్ప చెరువు, గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ లక్నవరం సరస్సు అభివృద్ధికి పలు హామీలు ఇచ్చారు. మంత్రుల వెంట పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, పర్యాటకశాఖ అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాశ్‌రెడ్డి, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు రాహుల్ మిశ్రా, టీఎస్.దివాకర, ములుగు ఎస్పీ శబరీశ్ తదితర జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

- రేగొండ / గణపురం/ వెంకటాపూర్ (రామప్ప)/ గోవిందరావుపేట,

వివరాలు 7లో..



కోటగుళ్లలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క



లక్నవరం సరస్సులో బోటింగ్ చేస్తున్న మంత్రులు

ఐదో బెటాలియన్‌ను సందర్శించిన అడిషనల్ డీజీపీ



బెటాలియన్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న సంజయ్ కుమార్‌జైన్

గోవిందరావుపేట, ఆగస్టు 20: మండలంలోని చల్వాయి గ్రామంలో ఉన్న ఐదో పోలీస్ బెటాలియన్‌ను తెలంగాణ స్పెషల్ పోలీస్ అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్‌జైన్ మంగళవారం సందర్శించారు. బెటాలియన్‌లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి కమాండెంట్ అలెక్స్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెటాలియన్ ఆవరణలో మొక్కను నాటారు. నూతనంగా నిర్మిస్తున్న కమాండ్ కంట్రోల్‌రూం, పరేడ్‌గ్రౌండ్, అడ్మినిస్ట్రేషన్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. బెటాలియన్ అభివృద్ధికి నిధులు కేటాయించడంతోపాటు పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. సిబ్బంది సంక్షేమానికి కావాల్సిన ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఆయన వెంట ములుగు ఎస్పీ శబరీశ్, ఓఎస్డీ గీతే మహేష్ బాబాసాహెబ్, అడిషనల్ కమాండెంట్ పెద్దబాబు, అసిస్టెంట్ కమాండెంట్‌లు అనిల్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, ములుగు డీఎస్పీ రవీందర్, ఆర్‌ఐలు జి. కార్తీక్, శ్రీనివాసచారి, అన్నయ్య, రాంప్రసాద్, ఆర్‌ఎస్సైలు, బెటాలియన్ సిబ్బంది ఉన్నారు.

విధులను బహిష్కరించిన జీపీ కార్మికులు

వేతనాలు చెల్లించాలని నిరసన



కార్యాలయం ఎదుట బైటాయించి ఆందోళన చేస్తున్న జీపీ కార్మికులు

ఏటూరునాగారం, ఆగస్టు 20: ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులు విధులను బహిష్కరించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి రమాదేవికి మంగళవారం నోటీసు అంద జేశారు. పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఐదు నెలలుగా తమకు జీతాలు చెల్లించడం లేదని, దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.జీతాలు చెల్లించే వరకు విధులకు హాజరయ్యేదిలేదని భీష్మించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు కె.సత్యం, ఎం.లాలు, కె.సమ్మక్క, ఎం.భూలక్ష్మి, సి.హెచ్. ఎలమ్మ, ఈ. మల్లమ్మ, వి.సుధాకర్, ఎన్.వెంకయ్య, బి.చంద్రమ్మ, రాజమ్మ, ప్రమీల, రమణ, పద్మ, రాంబాబు, భాగ్యలక్ష్మి, సుగుణ, రజిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నేడు మేడారంలో పొట్ట పండుగ

సిద్ధమవుతున్న పూజారులు

మేడారం, ఆగస్టు 20: తాడ్వాయి మండలం మేడారంలో పొట్ట పండుగను సమ్మక్క, సారలమ్మ పూజారులు బుధవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఆదివాసీ సాంస్కృతీ సంప్రదాయబద్ధంగా ఈ వేడుకను నిర్వహించడం ఆనవాయితీ. పూజారులు, ఆదివాసీ కుటుంబాలు పండుగ రోజు ఉదయం వేకువజామున నిద్రలేచి ఇల్లు, వాకిలి శుభ్రం చేసుకుంటారు. అనంతరం పిల్లాపాపలతో కలిసి గ్రామంలో ఉన్న గుడులను శుద్ధి చేస్తారు. అనంతరం దీపదూప నైవేద్యాలను దేవతలకు సమర్పిస్తారు. ఆ రోజంతా నిష్టతో వనదేవతలను పూజిస్తారు. మేడారంలో పూజారి సిద్ధబోయిన మునీందర్ ఇంటి నుంచి సమ్మక్క పూజా సామగ్రిని డోలు వాయిద్యాల నడుమ దేవతల పూనకాలతో గ్రామంలో ఉన్న సమ్మక్క గుడికి చేరుకుంటారు. గంటపాటు అక్కడ రహస్య పూజలు నిర్వహిస్తారు. గుడి నుంచి నేరుగా ఆడబిడ్డలు బిందెలతో నీరు ఆరగింపు చేస్తూ వనదేవతల గద్దెల వద్దకు చేరుకుంటారు. పూజారుల వెంట తీసుకొచ్చిన వరి, గోధుమ పొట్టలను తల్లులకు నైవేద్యంగా సమర్పిస్తారు. రాత్రంతా గద్దెల ప్రాంగణంలో జాగారం చేసి ఉదయం సూర్యోదయానికి ముందు ఇళ్లకు చేరుకుంటారు. ఇదేవిధంగా కన్నెపల్లిలోని సారలమ్మ పూజారులు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. పూజారులతో పాటు గ్రామస్థులు, భక్తులు పాల్గొంటారు.

కాటారం బంద్ విజయవంతం

బంగ్లా హిందువులపై దాడులకు వ్యతిరేకంగా నిరసన

కాటారం, ఆగస్టు 20: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా హిందూ పరిరక్షణ కమిటీ పిలుపు మేరకు కాటారం మండల కేంద్రంలో మంగళవారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. వ్యాపార, వాణిజ్యవర్గాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాలలను మూసి వేయించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి నుంచి పలు మార్గాల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కూడలిలో రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు బొమ్మన భాస్కర్‌రెడ్డి, దుర్గం తిరుపతి, జిల్లెల్ల శ్రీశైలం, మంత్రి సునీల్, బొంతల రవి, బొడ్డు శివ, డోలి అర్జయ్య, ఆశయ్య, బాపురెడ్డి, నరేష్, మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, రాజేష్, సారయ్య, అరుణ్, రమేష్, మధు, రాధాకృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న బీజేపీ నేతలు, హిందూ పరిరక్షణ కమిటీ సభ్యులు

ఔట్‌సోర్సింగ్ ఆర్టిజన్ల నిరసన



విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఆర్టిజన్లు, యూనియన్ నాయకులు

భూపాలపల్లిటౌన్, ఆగస్టు 20: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఆర్టిజన్ కార్మికులు నిరసనకు దిగారు. తమ సర్వీసులను పర్మనెంట్ చేయాలంటూ జిల్లా కేంద్రంలోని సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.గోవర్ధన్ మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం ఐదేళ్లు నిండిన వెంటనే ఫైగ్రేడ్‌కు పంపాల్సి ఉందన్నారు. ఆరేళ్లు పూర్తయినా ప్రమోషన్లు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వానికి, యాజమాన్యానికి విన్నవించినా పట్టించుకోలేదని అన్నారు. 2016 డిసెంబరు 6న కాంట్రాక్టు కార్మికులందరినీ ఆర్టిజన్లుగా గుర్తించడానికి గడువు ప్రకటించారని అన్నారు. ఆరేళ్లు గడిచినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటనారాయణ, మధు, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, వెంకట్‌రాజు, ప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

మూడు కిలోల గంజాయి పట్టివేత

ములుగు, ఆగస్టు 20: గంజాయి తరలిస్తున్న వ్యక్తిని ములుగు పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు.. ములుగు-జంగాలపల్లి మధ్యగల మేడివాగు వద్ద ఎస్సై-2 రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు జరపగా ఓ యువకుడు అనుమానాస్పదంగా కనిపించాడు. అతనిని తనిఖీ చేయగా సంచిలో మూడు కిలోల ఎండుగంజాయి లభ్యమైంది. బహిరంగ మార్కెట్‌లో దీని విలువ రూ.74,750 ఉంటుందని ఎస్సై తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని కలహండి జిల్లా భవాని పాట్నా బ్లాక్ కైర్మాల్ గ్రామానికి చెందిన రాహుల్ బాగ్ భవన నిర్మాణ మేస్త్రీగా పనిచేసేందుకు ములుగుకు వచ్చి స్థానిక పాల్‌సాబ్‌పల్లి రోడ్డులో నివాసం ఉంటున్నాడని, తమ రాష్ట్రం నుంచి గంజాయిని ఇక్కడకు తీసుకొచ్చి విక్రయిస్తున్నాడని వెల్లడించారు. అతడిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదుచేసినట్లు ఎస్సై వివరించారు.



స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితునితో పోలీసులు

సివిల్ సప్లయ్ డీఎం బదిలీ

భూపాలపల్లి కలెక్టరేట్, ఆగస్టు 20: భూపాలపల్లి సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ రాఘవేందర్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సూర్యాపేట జిల్లా మేనేజర్ రాములును నియమించారు. ఈ మేరకు సివిల్ సప్లయ్ కమిషనర్ చౌహాన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాఘవేందర్‌ను బదిలీ చేసిన ప్రభుత్వం ఆయనకు ఎక్కడా పోస్టింగ్ కేటాయించలేదు. భూపాలపల్లికి బదిలీ అయిన రాములు గతంలో ములుగు జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్‌గా పనిచేశారు.

పోస్టింగ్ ఇవ్వకపోవడం వెనుక...

భూపాలపల్లి జిల్లా మేనేజర్‌గా కొనసాగిన రాఘవేందర్ చాలా ఏళ్లుగా ఆయన ఇక్కడే తిష్టవేసి ఉన్నారని, ఈ క్రమంలోనే ఆ శాఖలో అనేక అక్రమాలు వెలుగు చూశాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇదే క్రమంలో 'ఆంధ్రజ్యోతి'లో వరస కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ నేపథ్యంలోనే రాఘవేందర్ బదిలీ కావడం, ఆయనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకపోవడం ఆ శాఖలో చర్చనీయాంశమైంది.

కరీంనగర్‌కు జిల్లా అధికారి...

జిల్లా పౌరసరఫరాల అధికారి (డీఎస్‌వో) నర్సింగరావు కరీంనగర్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వెయిటింగ్‌లో ఉన్న శ్రీనాథ్‌ను భూపాలపల్లి జిల్లా డీఎస్‌వోగా నియమించారు.

కాళేశ్వరాలయంలో లక్షపత్రి పూజలు



కాళేశ్వరాలయంలో లక్షపత్రి పూజలు చేస్తున్న భక్తులు

మహదేవపూర్, ఆగస్టు 20: మండలంలోని కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వరస్వామి వారికి శ్రావణమాసం సందర్భంగా మంగళవారం పెద్ద ఎత్తున లక్ష పత్రి పూజలు జరిగాయి. మాసం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు 66 లక్ష పత్రి పూజలు జరిగినట్లు అర్చకులు తెలిపారు. ఒక్కో లక్ష పత్రి పూజకు రూ. 6వేలు చెల్లించాల్సి ఉందన్నారు. శివుడికి ప్రీతికరమైన బిల్వ పత్రి ఆకులతో లక్ష పత్రి పూజలు నిర్వహిస్తున్నారు. లక్ష పత్రి పూజలు చేస్తే సకల పాపాలు హరించి ఆయురారోగ్యాలతో ఉంటారని అర్చకులు తెలిపారు.

కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం!

- సింగరేణిలో 'ప్రైవేటు సెక్యూరిటీ' దందా
- లెక్కకు మించి ఉద్యోగాలు కల్పిస్తున్న వైనం
- కానరాని ఈఎస్ఐ, పీఎఫ్ స్లిప్పుల ఊసు

కాకతీయఖని, ఆగస్టు 20: సింగరేణిలో కొంత మంది సెక్యూరిటీ కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిరుద్యోగుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని నియామకాల పేరుతో లక్షల్లో లంచాలు గుంజుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. బొగ్గు బ్లాకుల్లో సెక్యూరిటీ పేరిట ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు కొత్త దందాకు తెరలేపాయని తెలుస్తోంది. ముఖ్యంగా భూపాలపల్లి ఏరియాలో ఇది పెద్ద ఎత్తున సాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. సింగరేణి సంస్థ ఆస్తులను పరిరక్షించేందుకు గతంలో సింగరేణి నేరుగా సెక్యూరిటీ వ్యవస్థను నియమించేది. కొన్ని సంస్కరణల్లో భాగంగా కాస్ట్ కటింగ్ పేరుతో ఆ బాధ్యతలను ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీలకు అప్పగించింది. అయితే.. కార్మిక చట్టాలను అనుసరించి నియామకాలు జరపాల్సిన ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్లు కొందరు నిబంధనలను తుంగలో తొక్కుతున్నట్లు తెలుస్తోంది. సంస్థకు మంది ఉద్యోగులు అవసరమైతే అదనంగా మరో ముగ్గురు సిబ్బందిని నియమించుకునే వెసులు బాటు సంస్థ ఇవ్వగా దీన్ని ఆసరాగ కాంట్రాక్టర్లు పది మంది సిబ్బంది అవసరం ఉన్న చోట ఏకంగా 20 మందికి పైగా నియమించుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. పది మంది ఉద్యోగాన్ని 20 మందికి వంతుల వారీగా పంచుతున్నారని తెలుస్తోంది. ఇలా ఒక్కో సెక్యూరిటీ గార్డుకు 15 నుంచి 18 రోజుల మాత్రమే రోజు వారీ వేతనం చెల్లిస్తున్నారని సమాచారం. దీంతో ఒక్కో సెక్యూరిటీ గార్డుకు నెలకు రూ.12వేలకు మించి వేతనం అందడం లేదని తెలుస్తోంది. ఇందులోంచి ఈఎస్ఐ, పీఎఫ్ పేరిట సుమారు రూ. వెయ్యి మినహాయించుకుంటున్నారు. దీంతో చాలీచాలని జీతంతో కుటుంబాన్ని పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నామని సెక్యూరిటీగార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగం పేరుతో వసూళ్లు!


వాస్తవానికి ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది నియామకాలకు సంబంధించి ఎలాంటి డిపాజిట్లు కట్టాల్సిన అవసరం ఉండదు. అయినాఆ కొందరు కాంట్రాక్టర్లు ఒక్కొక్కరి నుంచి సుమారు రూ.2 లక్షలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. భూపాలపల్లి ఏరియాలో నాలుగు సెక్యూరిటీ ఏజెన్సీలు ఉండగా 118 మంది వాటిలో పనిచేయాల్సి ఉంది. అయితే.. ప్రస్తుతం సుమారు 222 మంది గార్డులు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికపై పనిచేస్తున్నట్లు ఏరియా సింగరేణి సెక్యూరిటీ అధికారులు చెబుతున్నారు. ఈ సంఖ్యకు అదనంగా మరో 50 మందిని తీసుకునేందుకు రంగం సిద్ధమైనట్లు కొందరు చెబుతున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే దళారుల సహాయంతో బేరసారాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. ప్రస్తుతం పనిచేస్తున్న 222 మందిలో సుమారు 100 మంది రూ.2లక్షలు చెల్లించి ఉన్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై సింగరేణి జనరల్ మేనేజర్ దృష్టికి కార్మిక సంఘాల నాయకులు తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

ఈఎస్ఐ, పీఎఫ్ స్లిప్పుల ఊసేలేదు..

ఏదైనా సంస్థలో 10మంది ఉద్యోగుల కంటే ఎక్కువ మంది పనిచేస్తే వారికి ఈఎస్ఐ వర్తింపజేయాల్సి ఉంది. ఉద్యోగికి అత్యవసర పరిస్థితిలో వైద్యపరమైన అవసరం ఏర్పడినప్పుడు ఈఎస్ఐ ఉపయోగపడుతుంది. అయితే.. సెక్యూరిటీ సిబ్బందికి ఈఎస్ఐ వర్తింపజేస్తున్న కాంట్రాక్టర్లు కొందరు అందుకు సంబంధించిన కార్డును అందించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడినప్పుడో.. ప్రమాదానికి గురైతేనో తప్ప ఆస్పత్రి పుస్తకాలు తమకు ఇవ్వడంలేదని సెక్యూరిటీ సిబ్బంది అంటున్నారు. అలాగే సాలరీ స్లిప్పులు, ఈఎస్ఐ, పీఎఫ్ వివరాలతో కూడిన రెమిటెన్స్ స్లిప్పులు కూడా ఇవ్వడంలేదని చెబుతున్నారు. అవి తమ దగ్గర లేకపోవడంతో ఆపద వచ్చిన వెంటనే ఆస్పత్రిలో చూపించుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి అధికారులు చొరవ తీసుకుని ఆస్పత్రి పుస్తకాలు తమకు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

మెగాస్టార్ జన్మదిన సందర్భంగా
Biggest Block Buster "ఇంద్ర"
రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.30,6.00,9.45
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 7.30am
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శాంతి 70 - నారాయణగూడ 7.30am
తారకరామ 70 - కాచిగూడ 7.45am

GLOBAL CINEMAS RELEASE

MEGASTAR CHIRANJEEVI'S ICONIC FILM "SHANKARDADA" RE-RELEASING IN THEATRES
10% of Every Ticket will be Donated to the CHIRANJEEVI BLOOD BANK
రేపే బ్రహ్మాండమైన విడుదల
Sri P.Jaya Babu & B.Kishor Kumar Proudly Presents



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
మెగాస్టార్ ఫ్యాన్స్ కోలాహలంతో నేడు (21.08.24) 8.00am స్పెషల్ షో
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 8.00am
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 7.45am

KJR PICTURES THROUGH PARAMJYOTHI FILMS RELEASE 7893208524 & 9848028739

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



GANESH BHARI 9296509333

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




RR MOVIES & RENUKA YELLAMMA FILMS THRO PRK FILMS 9154578901

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



PARAM JYOTHI FILMS 9848028739

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



SRI SAI VISUAL HOUSE 9849153511 / 7013388396

నవ్వుల పండుగ... నేడే చూడండి
FUN FESTIVAL IN THEATERS



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తారకరామ 70 ఎంఎం - కాచిగూడ 6.15,9.15
సెన్సేషన్ సప్తగిరి - భైరతాబాద్ 6.30pm

GEETHA FILM DISTRIBUTERS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



SARTHAK MOVIES

బంజారా సంస్కృతి ప్రతిబింబించాలి

మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్

వడ్డెపల్లి, ఆగస్టు 20: తీజ్ ఉత్సవాల్లో బంజారా సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిభింబించాలని మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నేత ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్‌డీవో డీఎస్ వెంకన్న అన్నారు. హనుమకొండ అశోక కాలనీలోని బంజారా భవన్‌లో గ్రేటర్ వరంగల్ ట్రై సిటీ గోర్ బంజారా తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తీజ్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బంజారా ఆరాధ్య దైవాలు సంత్‌సేవాలాల్ మహరాజ్, మేరామాయాడీ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. మొదటి రోజు వెదురు బుట్టల్లో నానబెట్టిన గోధుమలను చేర్చారు. బంజారా సంస్కృతి ఉట్టిపడే విధంగా మహిళలు నృత్యాలు చేస్తూ మేరా మాయాడీని స్తూతిస్తూ బంజారా గీతాలను లయబద్ధంగా ఆలాపించారు. ఈ కార్యక్రమంలో తీజ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పోరిక వీరన్న నాయక్, గుగులోత్ సజ్జన్ నాయక్, సురేష్‌లాల్, డాక్టర్ ఉదయ్‌సింగ్, లోక్ వినోద్ నాయక్, భానోతు వెంకట్ నాయక్, హేమా నాయక్, హర్షిత నాయక్, గుగులోతు వీరమ్మ నాయక్, మధన్ నాయక్, రాందాస్ పాల్గొన్నారు.

'రుణమాఫీ పేరిట మోసం చేసిన ప్రభుత్వం'

ఐనవోలు, ఆగస్టు 20: రుణమాఫీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని బీజేపీ జిల్లా కార్యదర్శి గుండెకారి కోటేశ్వర్‌రావు విమర్శించారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూ.2లక్షల రుణమాఫీపై రైతులు అయోమయానికి గురౌవుతున్నారన్నారు. రూ.2లక్షలకు పైన ఉన్న రైతులు మిగిలిన మొత్తాన్ని చెల్లించితే రూ.2లక్షల రుణమాఫీ అవుతుందో లేదోనని ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీని చేసి చిత్త శుద్ధి చాటకోవాలన్నారు. రుణమాఫీపై స్పష్టత ఇచ్చి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఎన్ఐఆర్ఎఫ్ ఇంజనీరింగ్ విభాగంలో ఎస్సార్‌యూకు 98వ ర్యాంకు



ఎస్సార్‌యూ వీసీ డాక్టర్ దీపక్‌గార్గ్ అభినందిస్తున్న ఛాన్స్‌లర్ వరదారెడ్డి

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 20 : నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ ఎఫ్)ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో ఇంజనీరింగ్ విభాగంలో ఎస్సార్ యూనివర్సిటీ జాతీయ స్థాయిలో 98వ ర్యాంకు సాధించిందని వర్సిటీ ఛాన్సలర్ ఎ. వరాద రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా సోమవారం అనంతసాగర్‌లోని వర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ దీపక్‌గార్గ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా వరదారెడ్డి మాట్లాడుతూ... యూనివర్సిటీల కేటగిరీలో 101-150 ర్యాంకు బ్యాండును, ఓవరాల్ కేటగిరిలో 151-200 ర్యాంకు బ్యాండ్‌ను జాతీయ స్థాయిలో ఎస్సార్ యూవర్సిటీ సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌లోనూ హైడ్రాను ఏర్పాటు చేయండి

కాళోజీ జంక్షన్, ఆగస్టు 20 : హైదరాబాద్ నగరంలో హైడ్రాను ఏర్పాటు చేసిన మాదిరిగా వరంగల్‌లో కూడా ఏర్పాటు చేయాలని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భూ బాధితులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు చేసిన హైడ్రాను రాష్ట్ర ప్రజలు అభినందిస్తున్నారని పలువురు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తే వరంగల్, హనుమకొండ, కాజీపేట పట్టణాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని హనుమకొండ రామకృష్ణా సేవా సమితి అధ్యక్షుడు కటంగూరి సత్యనారాయణరెడ్డి, ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ శేషు ముఖ్యమంత్రికి లేఖలు రాశారు.

ఎన్పీడీసీఎల్ స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక హోరాహోరీ

ముగ్గురు సభ్యుల ఎంపిక కోసం ఆరుగురు పోటీ

హనుమకొండ టౌన్, ఆగస్టు 20 : ఎన్పీడీసీఎల్ ఉమ్మడి వరంగల్ సర్కిల్ స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యుల ఎంపిక కోసం మంగళవారం హనుమకొండలో నిర్వహించిన ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. మూడు పోస్టుల కోసం ఆరుగురు పోటీపడగా సీనియర్ అసిస్టెంట్స్ వి.సునిల్‌కుమార్, ఈ. ప్రేమ్‌కుమార్, యాకూబ్‌లు గెలుపొందారు. 168 మంది క్రీడాకారులకుగానూ 157 మంది విద్యుత్ క్రీడాకారులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

పీహెచ్‌సీలను తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

ఐనవోలు, ఆగస్టు 20: పీహెచ్‌సీలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయ్‌కుమార్ సూచించారు. మంగళవారం కొండపర్తి, ఐనవోలు పీహెచ్‌సీలను ఆయన తనిఖీ చేశారు. కొండపర్తి పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండటంలేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నందున వైద్యులు, సిబ్బంది తమ పద్ధతిని మార్చుకొని పనితీరును మెరుగుపరుచుకోవాలని ఆయన హెచ్చరించారు. పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు ఉన్నప్పటికీ పేదలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సిబ్బందిని మందలించారు. సమయ పాలన పాటిస్తూ పీహెచ్‌సీకి వచ్చే వారికి పరీక్షలు చేసి సకాలంలో వైద్యం అందించాలని లేకుంటే చర్యలు తప్పవన్నారు.

ఐనవోలు పీహెచ్‌సీ వైద్య సేవలపై సంతృప్తి

ఐనవోలు పీహెచ్‌సీని సందర్శించిన డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో నేరుగా రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు అందుతున్న తీరును రోగులను అడిగితెలుసుకున్నారు. రోజు ఓపీలో 70 మంది వరకు పరీక్షిస్తున్నట్లు మండల వైద్యాధికారి శ్రీనివాస్ వివరించారు. ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్, జాతీయ కార్యక్రమాల వివరాలను అడిగితెలుసుకొని వైద్య సేవలపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

ఏసీపీ నందిరామ్‌కు షోకాజ్ నోటీసులు

వరంగల్ క్రైం, ఆగష్టు 20 : మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్‌కు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా షోకాజ్ నోటీసులు జారీ చేసారు. సోమవారం మంత్రి కొండా సురేఖ జన్మదినం సందర్భంగా అభిమానులు వరంగల్ కాశిబుగ్గ జంక్షన్‌లో వేడుకలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏసీపీ నందిరామ్ నాయక్ వేడుకల్లో పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలా ప్రసంగించారు. వేడుకల సందర్భంగా పెద్ద ఎత్తున అభిమానులు తరలిరావడంతో పలువురు గాయపడ్డారు. ఇవేవి పట్టించుకోకుండా శాంతి భద్రతలు కాపాడాల్సిన నందిరామ్ నాయక్ వేడుకల్లో పాల్గొనడం విమర్శలు వెల్లువెత్తాయి. దీనితో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం నందిరామ్ నాయక్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసి ఐదురోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయి విచారణకు డీసీపీ షెక్ సలీమాను విచారణ అధికారిగా నియమించారు.

DOUBLE ISMART DOUBLE ENTERTAINMENT
BLOCKBUSTER నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.20,11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శాంతి 70 - నారాయణగూడ 11.00,6.00

పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి

- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- మంత్రి సీతక్కతో కలిసి భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో పర్యటన
- ప్రముఖ ఆలయాలు, చెరువుల సందర్శన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కోటంచలో మాట్లాడుతున్న జూపల్లి కృష్ణారావు

రేగొండ / గణపురం/ వెంకటాపూర్ (రామప్ప)/ గోవిందరావుపేట, ఆగస్టు 20 : పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎన్నో పర్యాటక ప్రాంతాలు, చారిత్రక ప్రసిద్ధి పొందిన నిర్మాణాలు, దేవాలయాలు, జలాశయాలు, అడవులున్నాయని వాటిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, వరంగల్ ఎంపీ కడియం కావ్య, భూపాలపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ, కె.ఆర్.నాగరాజుతో కలిసి మంగళవారం ఆయన భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని పలు ప్రముఖ ఆలయాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పాండవుల గుట్ట, గణపురం మండలంలోని కోటగుళ్లను సందర్శించిన ఆయన మాట్లాడుతూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెంచడంతోపాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కూడా కల్పించొచ్చన్నారు. అన్నారు. భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని పలు చారిత్రక ఆలయాలు, ప్రాంతాలు, చెరువుల అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. పాండవులు వనవాసం చేసిన ఆనవాళ్లు ఉన్న పాండవుల గుట్టను పర్యాటకంగా అభివృద్ధి చేయడం ద్వారా యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంపొందుతాయన్నారు. ఈ గుట్టపై వేల ఏళ్ల క్రితం వేసిన చిత్ర లేఖనాలు నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. ఇక్కడ సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేసేందుకు వారం రోజుల్లో అధికారులు పర్యటించి ప్రతిపాదనలు రూపొందిస్తారన్నారు. అలాగే అటవీ ప్రాంతం ఉన్న దృష్ట్యా రోప్‌వే నిర్మించాలన్న ప్రతిపాదనపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కోసం పంచాయతీరాజ్, రహదారులు భవనాల శాఖల ద్వారా రహదారి కనెక్టివిటీ ఏర్పాటు చేయించేందుకు ప్రయత్నిస్తామన్నారు. పర్యాటకులు అహ్లాదకర వాతావరణంలో గడిపేందుకు పాండవులగుట్ట వద్ద చక్కటి వాతావరణ పరిస్థితులు ఉన్నాయన్నారు. పర్యాటక శాఖ ద్వారా ఇక్కడ ప్రత్యేకంగా క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. త్వరలోనే అన్ని శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆయా శాఖల ద్వారా నిధుల మంజూరుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. టూరిజం అభివృద్ధికి కేంద్రంగా ఈ ప్రాంతం నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు కల్పిస్తున్నందున పర్యటక ప్రాంతాలపై దృష్టి పెట్టాలని రవాణా శాఖ మంత్రిని కోరతామని చెప్పారు. అలాగే మండలంలోని కోడవటంచ లక్ష్మీనరసింహస్వామి, బుగులోని వేంకటేశ్వరస్వామి ఆలయాలు, పాండవుల గుట్టలను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రులకు కొడవటంచ ప్రదానర్చకులు బుచ్చమాచార్యులు, ఈవో మహేశ్ మేళతాలాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. రూ. 12 కోట్ల 15 లక్షలతో చేపట్టనున్న ఆలయ అభివృద్ధి పనులకు మంత్రి జూపల్లి శంకుస్థాపన చేశారు. పాండవుల గుట్టల వద్ద మొక్కలు నాటి ఫొటో గ్యాలరీ తిలకించారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ కోటంచ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి హరితహోటల్, అతిథి గృహం మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా కోటంచ ఆలయ అభివృద్ధికి ఎస్ఎస్ఆర్ సంస్థల అధినేత, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు సంపత్‌రావు రూ.25లక్షల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, పర్యాటక శాఖ ఎండీ ప్రకాశ్‌రెడ్డి, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, అటవీ శాఖ జిల్లా అధికారి వసంత, తహసీల్దార్ శ్వేతారావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ విజ్జన్‌రావు, కోటంచ చైర్మన్ భిక్షపతి, కాంగ్రెస్ నాయకులు నర్సన్న, ఉమేష్‌గౌడ్, మేకల భిక్షపతి, ఏనుగు రవీందర్‌రెడ్డి, మటిక సంతోష్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

గణపసముద్రం చెరువు, మైలారం గుహలను అభివృద్ధి చేస్తాం

గణపసముద్రం చెరువును, మైలారం గుహలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రులు జూపల్లి కృష్ణారావు, ధనసరి సీతక్క అన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి గణపురం మండలంలో వారు పర్యటించారు. మైలారం గ్రామ శివారులోని సున్నపు గుహల చరిత్రను తెలిపేలా ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని తిలకించారు. అనంతరం గణపసముద్రం చెరువును పరిశీలించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ బోటింగ్ కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కోటగుళ్లకు చేరుకుని శ్రీభవాని సహిత రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కాకతీయరాజులు నిర్మించిన గుళ్లు, గోపురాలు చారిత్రాత్మకమైనవన్నారు. కాగా వాటిని కాపాడుకునేందుకు గాను పునఃరుద్ధరణ పనులు వేగవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, పర్యాటక శాఖ అభివృద్ధి శాఖ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, పర్యాటక శాఖ అభివృద్ధి శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, రేపాక రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల మేడారం పర్యటన రద్దు

ములుగు, ఆగస్టు 20: రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్కల మేడారం పర్యటన రద్దయ్యింది. జిల్లాల్లో పర్యటించిన మంత్రులు భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్ట, కోటగుళ్ల సందర్శించి రామప్పకు చేరుకునే సరికి సాయంత్రం 5గంటలు దాటింది. నిర్ణీత సమయం కంటే మూడు గంటలు ఆలస్యంగా ములుగు జిల్లాలో పర్యటన ప్రారంభం కాగా లక్నవరం చెరువు వద్దకు చేరుకునే సరికే చీకటి పడింది. దీంతో పోలీసుల సూచన మేరకు మేడారం పర్యటనను రద్దుచేసుకున్న మంత్రులు హనుమకొండకు పయనమయ్యారు.



లక్నవరం సరస్సులోని ఊయల వంతెనపై మంత్రులు కృష్ణారావు, సీతక్క

లక్నవరంలో పర్యటించిన మంత్రులు

గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామ సమీపంలోని పర్యాటక ప్రాంతమైన లక్నవరం సరస్సును రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క మంగళవారం సాయంత్రం సందర్శించారు. ఈసందర్భంగా వారు సరస్సు ఐలాండ్‌లలోని ఉడెన్ కాటేజీలను పరిశీలించి బోటింగ్ చేశారు. పర్యాటకులకు కల్పిస్తున్న వసతుల గురించి అధికారులకు మంత్రులకు వివరించారు. ఈసందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వారి వెంట పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, పర్యాటకశాఖ అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకర, ఎస్పీ శబరీశ్, డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, కేంద్ర, రాష్ట్ర పురావస్తుశాఖ అధికారులు తదితరులు ఉన్నారు.



అభివృద్ధి పనుల గురించి మంత్రులకు వివరిస్తున్న కలెక్టర్ దివాకర

రామప్ప సరస్సులో భారీ శివలింగం..

- ఐలాండ్ నిర్మాణానికి చర్యలు

ములుగు జిల్లా పర్యటనలో భాగంగా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మంగళవారం సందర్శించారు. వారికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికగా వారు రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎంతో ప్రాశస్త్యం కలిగిన రామప్ప సరస్సులో భారీ శివలింగం ఏర్పాటు చేస్తామని, రామప్ప ద్వీపం ఆధ్యాత్మిక కళను సంతరించుకోనుందని, అందుకనుగుణంగా చెరువు మధ్యలో ఐలాండ్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఎటుచూసినా పచ్చదనం కనిపించేలా తీర్చిదిద్దాలని, ధ్యాన మందిరం నిర్మాణం చేపట్టాలన్నారు. చెరువు కట్టపైకి కనిపించేలా భారీ శివుడి విగ్రహం ఏర్పాటు చేయాలని, ధ్యాన మందిరం, పిల్లల కోసం పార్కు, శివుడి విగ్రహంతో ద్వీపం ఆధ్యాత్మిక కళ సంతరించుకోవాలన్నారు. రామప్ప దేవాలయంలో భక్తులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు, ఆలయ అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లరూపాయలు వెచ్చించిందన్నారు. ఇక్కడ రిసార్టులు, హోటళ్లు, విశ్రాంతిగదులు ఏర్పాటు చేయాలని, రూ.90కోట్లతో శృతివనం ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. పర్యాటకులను ఆకర్షించేలా చెరువు కట్ట నుంచి ద్వీపం వరకు రోప్‌వే నిర్మించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, టూరిజం శాఖ మంత్రి దృష్టి సారించి అధిక నిధులు కేటాయించాలని కోరారు. తన తరఫున వచ్చిన నిధులను పర్యాటక అభివృద్ధికి కేటాయిస్తానని తెలిపారు. రామప్పలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థచైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, పర్యాటకశాఖ అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్ టి.ఎస్.దివాకర, ఎస్పీ శబరీశ్, డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, బైరెడ్డి భగవాన్‌రెడ్డి, బండి శ్రీనివాస్, మిల్కూరి ఐలయ్య, జంగిలి రవి, చెన్నోజు శ్రీనివాస్, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు, జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఒకరికి, వరకట్న వేధింపులో ఆరుగురికి మూడేళ్ల జైలు శిక్ష

మరిపెడ (మహబూబాబాద్ జిల్లా), ఆగస్టు 20 : చోరీ కేసులో ఒకరికి, వరకట్న వేధింపు కేసులో ఆరుగురికి మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తూ మహబూబాబాద్ జిల్లా తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి మట్ట సరిత మంగళవారం తీర్పు చెప్పారు. మరిపెడ ఎస్సై బోలగాని సతీశ్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉమ్మడి మరిపెడ మండలం మంగోరిగూడెం గ్రామానికి చెందిన గద్రెపల్లి నారాయణ ఇంట్లో 2014 సంవత్సరంలో చోరీ జరిగింది. రూ.60 వేల నగదు, కొంత బంగారం అపహరణకు గురైంది. అప్పటి సీఐ కరుణసాగర్‌రెడ్డి అదే గ్రామానికి చెందిన బానోత్ బాలాజీని నిందితుడిగా గుర్తించి, కేసు ఫైల్ చేశారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయాధికారి బాలాజీకి మూడేళ్ల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించారు. అదే విధంగా మరిపెడబంగ్లా సీతారాంపురం కాలనీకి చెందిన ప్రవళికకు భూపాలపల్లికి చెందిన మల్లెల రాజశేఖర్‌తో 2022 సంవత్సరమున వివాహం జరిగింది. కొద్ది రోజులకే భర్త రాజశేఖర్ ఆయన కుటుంబ సభ్యులు ప్రవళికను అదనపు కట్నం కేసు వేధిస్తున్నారని బాధితురాలు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి ఎస్సై ఆర్.భిక్షపతి కేసు నమోదు చేసి తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసును పబ్లిక్‌ప్రాసిక్యూటర్స్ ఆనంద్, స్వప్న వాదించగా కేసు పూర్వపరాలను పరిశీలించి రాజశేఖర్‌తో పాటు అతని కుటుంబసభ్యులు ఐదుగురికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానాను జడ్జీ మట్ట సరిత విధించారని ఎస్సై తెలిపారు. సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టిన కోర్టు కానిస్టేబుల్ రాంనారాయణను తొర్రూరు డీఎస్పీ సురేశ్, మరిపెడ సీఐ రాజ్‌కుమార్‌గౌడ్, ఎస్సై సతీశ్‌గౌడ్ అభినందించారు.

ఫోర్‌మెన్ గ్రేడ్ -1 పోస్టులను మంజూరు చేయాలి

హనుమకొండ టౌన్, ఆగస్టు 20: ఎన్పీడీసీఎల్‌లోని ఎమ్మార్టీ డివిజన్‌లలో కొత్తగా ఫోర్‌మెన్ గ్రేడ్ -1 పోస్టుల మంజూరు చేయాలని ఎన్పీడీసీఎల్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం హంటర్‌రోడ్డులో సమావేశంలో జాక్ నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన హక్కులను సాధించుకోవడానికి కొత్తగా జాక్‌గా ఏర్పడ్డామన్నారు. 18 ఏళ్ల నుంచి టెస్టర్ గ్రేడ్-1 గా పనిచేస్తున్నామని, తమకు ఏలాంటి పదోన్నతి అవకాశం లేదని వాపోయారు. తమకు పదోన్నతి కల్పించేందుకు ఆపై స్థాయి పోస్టులను మంజూరు చేయాలని కోరారు. నూతన జాక్ చైర్మన్‌గా రమణారెడ్డి, కో-చైర్మన్‌లుగా రాజేందర్, శ్రీనువాస్, కన్వీనర్‌గా అనిల్‌కుమార్, కోశాధికారిగా రంజిత్‌కుమార్, సభ్యులుగా అరుణ్, సాయిరాం, ప్రదీప్, నవీన్‌చారి, శ్రీనువాస్, ఉమామహేశ్వర్, రాజేశ్ ఎన్నికైనారు.

ఉపాధి లేక మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

హసన్‌పర్తి, ఆగస్టు 20: ఉపాధి లేక కుటుంబాన్ని పోషించుకోలేక మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం సిద్దాపూర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... మండలంలోని సిద్దాపూర్ గ్రామానికి చెందిన బొక్క ఎలిషమ్మకు ముగ్గురు కుమారులు కాగా, చిన్న కుమారుడు బొక్క చిరంజీవి (30) ఉపాధి లేక మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవపడేవాడు. ఈ క్రమంలోనే భర్త వేధింపులు తాళలేక భార్య రాధిక కుమారుడు నితిన్‌ను తీసుకొని పుట్టింటికి వెళ్లింది. భార్య కాపురానికి రావడం లేదని జీవితంపై విరక్తి చెందిన చిరంజీవి ఈ1నెల 18న ఇంట్లోనే గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మెరుగైన వైద్య చికిత్స కోసం ఎంజీఎంకు తర లించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ చేరాలు తెలిపారు.

మాజీ సర్పంచ్ హత్య కేసులో నలుగురి అరెస్టు

నిందితులకు నేర చరిత్ర: ఏసీపీ నర్సయ్య



మాజీ సర్పంచ్ హత్యకేసులో నిందితులను హాజరుపర్చిన పోలీసులు

వర్ధన్నపేట, ఆగస్టు 20: రాయపర్తి మండలం బురహాన్‌పల్లి మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ హత్య కేసులో మరో నలుగురిని అరెస్టు చేసినట్లు వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపారు. మంగళవారం పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను హాజరుపర్చారు. దేవేందర్ హత్యకేసులో ముగ్గురిని అరెస్టు చేయగా, ప్రధాన నిందితుడు పల్లె మురళి పరారీలో ఉండి ఇటీవల న్యాయస్థానంలో లొంగిపోయాడు. మురళిని తీసుకొచ్చి ఇంటరాగేషన్ చేయగా మరో నలుగురి హస్తం ఉన్నట్లు తెలిసింది. వారితో హత్య చేయడానికి రూ.30 లక్షలు సుపారి మాట్లాడి వారికి ఒక కారును ఏర్పాటు చేశారు. వారు రియల్ ఎస్టేట్ వ్యాపారులమని దేవేందర్‌ను పరిచయం చేసుకొని నమ్మించి పథకం ప్రకారం హత్య చేశారు. ఇప్పటి వరకు సుపారి గ్యాంగ్‌కు రూ.14 లక్షలు ముట్టజెప్పారు. ఖమ్మం సెంట్రల్ జైలులో ఉన్న ప్రధాన నిందితుడు మురళిని ములాఖత్‌కు వెళ్తున్నారని పక్కా సమాచారం మేరకు రాయపర్తి హెచ్‌పీ గ్యాస్ స్టేషన్ వద్ద కారులో వెళ్తున్న సుంకరి ప్రసాద్ అలియస్ ప్రసాద్ నాయుడు, పల్లె ముఖేష్, మార్నేని రాజు, కంకాల కృష్ణయ్యను వర్ధన్నపేట, రాయపర్తి ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, రాజ్‌కుమార్, శ్రవణ్‌కుమార్‌లు వారిని అదుపులోకి తీసుకొని కారును స్వాధీనం పర్చుకున్నారు.

అదుపులోకి తీసుకున్న నలుగురు నిందితులు పలు ప్రాంతాలకు చెందినవారైనప్పటికీ హైదరాబాద్ నగరంలో స్థిరపడి పలు నేరాలకు పాల్పడ్డారు. వీరిలో ప్రధానంగా సుంకర ప్రసాద్ పలు హత్య కేసులతోపాటు నకిలీ నక్సలైట్, గంజాయి, కిడ్నాప్ కేసులో, దొంగతనాలకు పాల్పడిన కేసులు నమోదయ్యాయి. మార్నేని రాజు సైతం హత్యలు, కిడ్నాప్, దొంగతనాల కేసులు ఉన్నాయి.

ఆర్టీసీ ఆదాయం రూ. 3.20 కోట్లు

ఆర్టీసీ రీజనల్ మేనేజర్ విజయభాను

బాలసముద్రం, ఆగస్టు 20: వరంగల్ ఆర్టీసీ రీజినల్ పరిధిలో రాఖీ పర్వదినం ఒక్కరోజు ఆదాయం రూ.3 కోట్ల 20 లక్షలు వచ్చాయని వరంగల్ జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయభాను మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ రీజినల్ పరిధిలోని హనుమకొండ రూ.38లక్షల 55వేలు, జనగామ రూ.38లక్షల 40వేలు, వరంగల్ డిపో-1 రూ.50లక్షల 96వేలు, వరంగల్ డిపో-2 రూ.42లక్షల 23వేలు, మహబూబాబాద్ రూ.20లక్షలు, నర్సంపేట రూ.31లక్షల 49వేలు, పరకాల రూ.26లక్షల 53వేలు, తొర్రూరు రూ.38లక్షల 86వేలు, భూపాలపల్లి రూ.33లక్షల 12వేల ఆదాయం ఆర్టీసీకి వచ్చినట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం రాఖీ పర్వదినం రోజు రూ.రెండు కోట్ల 57లక్షల ఆదాయం ఆర్టీసీకి వచ్చినట్లు ఆయన తెలిపారు. మొత్తం 5లక్షల 58వేల 244 మంది ప్రయాణీకులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించినట్లు తెలిపారు. మొత్తంగా 4లక్షల 23వేల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు ప్రయాణించినట్లు ఆయన తెలిపారు. వరంగల్ డిపో-1 మేనేజర్ వంగల మోహన్‌రావు ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులను ఆర్ఎం విజయభాను మంగళవారం స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్, ఉద్యోగులు చిమ్మాని సంతోష్‌కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్



బెటాలియన్‌లోని స్టోర్స్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ డీజీపీ

శంభునిపేట, ఆగస్టు 20 : పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తేనే గుర్తింపు ఉంటుందని తెలంగాణ స్పెషల్ పోలీసు (బెటాలియన్స్) అడిషనల్ డీజీపీ సంజయ్‌కుమార్ జైన్ అన్నారు. అడిషనల్ డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మంగళవారం మామునూరులోని టీజీఎస్పీ ఫోర్త్ బెటాలియన్‌ను తనిఖీ చేశారు. బెటాలియన్ కమాండెంట్ బి.రామ్‌ప్రకాశ్ మొక్కను అందించగా సిబ్బంది అడిషనల్ డీజీపీకి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం సంజయ్ కుమార్ జైన్ బెటాలియన్‌లోని హెడ్ క్వార్టర్ కంపెనీ, బిడబ్ల్యూఓ కంపెనీ, క్యూఎం గ్రూపుతోపాటు ఎమ్‌టీ, యూనిట్ హాస్పిటల్, ట్రైనింగ్ మెస్, పోలీసు పెట్రోల్ బంక్, బెటాలియన్ ఫైరింగ్ రేంజ్‌లను పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. బెటాలియన్‌లోని సిబ్బంది సంక్షేమం గురించి ఆరాతీశారు. పోలీసు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. బెటాలియన్‌లో ఆహ్లాదకర వాతావరణంతో పాటు నిర్వహణ తీరుపై సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు కృష్ణప్రసాద్, శ్రీనివాస్, వీరన్న, ఆర్ఐలు శోభన్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్, కృష్ణ పాల్గొన్నారు.

డెంగీతో బాలిక మృతి



హత్విక (ఫైల్)

తొర్రూరు(మహబూబాబాద్ జిల్లా), ఆగస్టు 20 : డెంగీ జ్వరంతో బాలిక మృతి చెందిన ఘటన మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో చోటు చేసుకుంది. స్థానికులు కుటుంబసభ్యుల కథనం ప్రకారం. తొర్రూరు పట్టణానికి చెందిన గూబ అశోక్-అమల దంపతుల హార్థిక, హత్విక కూతుళ్లు. చిన్న కుమార్తె హత్విక (4)కు గత నాలుగు రోజులుగా జ్వరం రావడంతో వరంగల్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. అక్కడ తగ్గక పోవడంతో మరో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా జ్వరం తీవ్రత పెరిగి రక్త కణాలు పూర్తిగా పడిపోయాయి. దీంతో వైద్యులు హత్వికను ఎంజీఎం ఆస్పత్రికి తీసుకెళ్లాలని తల్లిదండ్రులకు సూచించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున 5గంటలకు మృతి చెందింది. దీనితో కుటుంబసభ్యులు బోరున విలపించారు. బాలిక తల్లిదండ్రులు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు అశోక్ పంచాయతీ సెక్రటరీ, తల్లి అమల పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. డీఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న అమల కూతురు మృతి చెందడంతో సంఘటన స్థలానికి డీఎస్పీ సురేష్ చేరుకొని వారిని పరామర్శించారు.

గుడితండాలో జ్వరంతో మహిళ..



శిరీష (ఫైల్)

కేసముద్రం, ఆగస్టు 20 : మండలంలోని బేరువాడ శివారు గుడితండాకు చెందిన బోడ శిరీష (34) తీవ్ర జ్వరంతో మంగళవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మృతి చెందింది. బంధువులు తెలిపిన ప్రకారం. గత పదిరోజులుగా శిరీషకు జ్వరం వస్తుండగా మూడు రోజు క్రితం తీవ్రమైంది. తొలుత ఆమెకు ఖమ్మంలోని దవఖానాకు వెళ్లగా, ఆ తర్వాత హైదరాబాద్ ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆమెకు జ్వరం తీవ్రం కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి భర్త బాలు, కుమార్తె హారిక, కుమారుడు గణేష్ ఉన్నారు.

టెక్స్‌టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు

హనుమకొండ కలెక్టరేట్, ఆగస్టు 20 : చేనేత, టెక్స్‌టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్సుల్లో 2024-25 సంవత్సరానికి గాను 60 సీట్ల ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ జిల్లా సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల్లో శిక్షణ తీసుకునే అభ్యర్థులు 10వ తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని, వయసు 1-7-2024వ తేదీ నాటికి బీసీ, జనరల్ కేటగిరీ వారికి 23 సంవత్సరాలు ఉండాలని, ఎస్సీ, ఎస్టీకి 25 సంవత్సరాలు ఉండాని, మరిన్ని వివరాలకు ఈ నెల 31వ తేదీలోపు హనుమకొండలోని చేనేత, జౌళి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని విజయలక్ష్మీ ఆ ప్రకటనలో కోరారు.

రేపు రీజనల్ సైన్స్ సెంటర్‌లో పోటీలు

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 20 : జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 22న హంటర్‌రోడ్‌లోని రీజనల్ సైన్స్ సెంటర్‌లో పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో డి. వాసంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాసరచన, పోస్టర్ తయారీ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఈ నెల 22న ఉదయం 9.30 గంటలకు సైన్స్ సెంటర్‌కు రావాల్సిందిగా ఆమె కోరారు.

ప్రతిభా పురస్కార్ అవార్డులకు దరఖాస్తులు

రెడ్డికాలనీ, ఆగస్టు 20: సగర (ఉప్పర) సంక్షేమ సంఘం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐఐటీ, పాలిటెక్నిక్, ఎంబీబీఎస్, బీఈడీ, ఎంఈడీ, బిఫార్మ, ఎంఫార్మ, వొకేషనల్ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థుల నుంచి ప్రతిభా పురస్కారాల అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సగర (ఉప్పర) సంక్షేమ సంఘం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు సీతా కమలాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 15వ తేదీలోపు దరఖాస్తులను హనుమకొండ కుమార్‌పల్లిలోని సగర సగర (ఉప్పర) సంక్షేమ భవనంలో అందించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 98494 17538లో సంప్రదించాలని సూచించారు.

ఉద్యోగాలిప్పిస్తామంటూ డబ్బులు వసూలు

ముగ్గురు నిందితుల అరెస్టు..

- రూ.7.35లక్షలు, 3 ఫోన్లు, కారు స్వాధీనం
- విలేకరుల సమావేశంలో నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్



నిందితుల అరెస్టు చూపిస్తున్న పోలీసులు

నర్సంపేట టౌన్, ఆగస్టు 20 : నర్సంపేట మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను ఇప్పిస్తామంటూ నవోదయ ఏజెన్సీ పేరు మీద డబ్బులు వసూలు చేస్తున్న ముఠాలోని ముగ్గురు నిందితులను నర్సంపేట పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.7.35 లక్షల నగదు, మూడు మొబైల్‌ఫోన్‌లు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో అరెస్టు వివరాలను ఏసీపీ వి.కిరణ్‌కుమార్ వెల్లడించారు. ఏసీపీ కథనం ప్రకారం.

హన్మకొండ జిల్లా పరకాలకు చెందిన పోరండ్ల శివ అలియాస్ శివశంకర్, నర్సంపేట మండలం ఇప్పల్‌తండాకు చెందిన దారావత్ శరత్‌చంద్ర, సంగెం మండలం గవిచర్లకు చెందిన ఎం.డి. ఖాజామొయినొద్దిన్, వరంగల్ దేశాయిపేటకు చెందిన అకినపెల్లి కవితలు ముఠాగా ఏర్పడ్డారు. నర్సంపేట మెడికల్ కళాశాలలో ఔట్‌సోర్సింగ్ విధానంపై 180 పోస్టుల భర్తీని నవోదయ ఏజెన్సీకి ప్రభుత్వం అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో ముఠా నవోదయ ఏజెన్సీ పేరుతో సుమారు 17 మంది దరఖాస్తుదారుల వద్ద రూ.7.35లక్షలు వసూలు చేశారు. విషయం తెలుసుకున్న నవోదయ ఏజెన్సీ నిర్వాహకులు ఆరా తీస్తున్న క్రమంలో ఈనెల 16న నాంచారి కుమారస్వామి అనే దరఖాస్తుదారుడికి నవోదయ ఏజెన్సీ మాదేనంటూ నమ్మబలికి ఉద్యోగం ఇప్పిస్తామని, ముందుగా రూ.10వేలు ఇవ్వాలని వసూలు చేసి ఉడాయించారు. తమ సంస్థ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని నిర్ధారించుకున్న ఏజెన్సీ నిర్వాహకురాలు పిండి స్వప్న చేసిన ఫిర్యాదు మేరకు నర్సంపేట పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం నర్సంపేట పాకాల్‌రోడ్ మెడికల్ కళాశాల వద్ద అనుమానాస్పదంగా నలుగురు వ్యక్తులు ఉన్నారన్న సమాచారంతో పోలీసులు వెళ్లగా, వారిని చూసి అకినపెల్లి కవిత పారిపోగా పోరండ్ల శివ అలియాస్ శివశంకర్, దారావత్ శరత్‌చంద్ర, ఎం.డి. ఖాజామొయినొద్దిన్‌లను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నగదు, మూడు మొబైల్‌ఫోన్‌లు, కారు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజుల్లోనే కేసును చేధించి నిందితులను పట్టుకున్న ఎస్‌హెచ్‌వో డి.రమణమూర్తి, హెడ్‌కానిస్టేబుల్స్ ఎం.బాబు, రాఘవులు, కానిస్టేబుల్స్ కె.రవి, ఎ.కృష్ణ, డి.తానీషా, మాన్‌సింగ్‌లను వరంగల్ సీపీ అంబర్‌కిషోర్‌ఝా, ఏసీపీ కిరణ్‌కుమార్‌లు అభినందించారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి శ్రీనివాసరెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ దివాకర, అధికారులు

ములుగు కలెక్టరేట్, ఆగస్టు 20: రాబోయే ఐదురోజులపాటు భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఖమ్మం నుంచి ములుగు కలెక్టరేట్‌లో కలెక్టర్ దివాకర, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసంద ర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌కు సంబం ధించి దాదాపు 20లక్షలకుపైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నా యని, వాటి స్ర్కూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరి తగతిన పూర్తి చేసేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది కొరత ఉన్న చోట అవసరమైతే తాత్కాలిక ప్రాతిపదికన అదనపు సిబ్బందిని నియమించుకుని పనులు పూర్తి చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల్లో అవసరమైన సమాచారాన్ని ప్రత్యేక బృందాల ద్వారా సేకరించి యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడా ప్రభుత్వభూమికి నష్టం కలుగవద్దని, నీటివనరులు, కాలువలు, చెరువుల ఆక్రమణలకు పాల్పొడొద్దని సూచించారు. అదే విధంగా ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్ర్కూటినీ పూర్తిచేసి పరిష్క రించాలని, తిరస్కరించే దరఖాస్తులకు సదరు కార ణాలు తెలియ జేయాలజూట అన్నారు. భూ సమస్యల పరిష్కా రానికి ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు ప్రతి పాదించిందని, దీనిపై జిల్లాలో ఈనెల 23,24 తేదీల్లో వర్క్ షాప్ నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

దోమలతో జాగ్రత్త

గోవిందరావుపేట, ఆగస్టు 20: దోమల నివారణ కోసం ప్రజలు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లె అప్పయ్య అన్నారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని పస్రాలో డీఎంహెచ్‌వో అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా వైద్యులు, సిబ్బంది నినాదాలు చేస్తూ ప్రధాన రహదారుల వెంట ర్యాలీని కొనసాగించారు. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ కరిచే దోమ వల్ల డెంగీ జ్వరం వస్తుందని, ఇళ్ల పరిసరాల్లో నీటిని నిల్వచేసుకునే పాత్రలను మూడురోజులకోసారి మార్చాలని అన్నారు. అదేవిధంగా వాడి పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, పాత టైర్లు, కొబ్బరిచిప్పలను ధ్వంసం చేయాలన్నారు. ప్రజలు రాత్రివేళ్లలో విధిగా దోమతెరలు వాడాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భవ్యశ్రీ, మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధు, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్‌లు దుర్గారావు, భూపాల్‌రెడ్డి, నర్సింహరావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



పస్రాలో ర్యాలీ నిర్వహిస్తున్న డీఎంహెచ్‌వో, సిబ్బంది

అవగాహన ర్యాలీ

వాజేడు : ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండలంలోని కొంగాలలో ఈ ప్రదర్శన జరిగింది. స్థానికులకు కరపత్రాలు అందజేసి దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అదే విధంగా మండల కేంద్రంలోని మినీ గురుకులంలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ జ్ఞానస, హెచ్ఎస్ కోటిరెడ్డి, హెచ్‌ఏ చిన్నవెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



కాటారంలో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

కాటారంలో..

కాటారం: మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కాటారం గిరిజన సంక్షేమ బాలికల గురుకు లంలో ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహించి విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. 1897లో ఆగస్టు20న రొనాల్డ్ రాస్ ఆడ అనాఫిలిస్ దోమ కుడితే మలేరియా వస్తుందని కనుక్కోవడంతో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం జరుపుకుంటున్నామని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక తెలిపారు. డెంగీ, చికున్‌గున్యా సైతం దోమలతోనే వ్యాప్తి చెందుతాయన్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో డ్రై డే కార్యక్రమాలు నిర్వహించారు. వైద్యసిబ్బంది నిల్వ ఉన్న నీటిని పారబోశారు. ఈ కార్యక్రమాల్లో సీహెచ్‌వో నిర్మల, హెచ్ఈవో తిరుపతిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు తిరుపతి, గీత, ప్రియాంక, ఆర్‌బీఎస్‌కే వైద్యులు బండి శ్రీనివాస్, సుజాత, హెచ్‌ఏలు రాజు, సమ్మయ్య, ఏఎన్ఎంలు లక్ష్మి, మనోరమ, జమున, శ్యామల, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : డీఎంహెచ్‌వో

వెంకటాపూర్(రామప్ప), ఆగస్టు 20: ప్రతివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించే ఆరోగ్య మహిళా కేంద్రాన్ని మండలంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య అన్నారు. మంగళవారం ఆయన స్థానిక పీహెచ్‌సీని సందర్శించారు. ఈసందర్భంగా ఎంతమంది మహిళలను వివిధ ఆరోగ్య సమస్యల కోసం ఆస్పత్రులకు రెఫర్ చేశారని డాక్టర్ రిషితను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా మలేరియా, డెంగీ, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులు దరిచేరకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట డాక్టర్ అనిత, స్టాఫ్‌నర్సు మున్నమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

బీజేపీ జిల్లా కోశాధికారిగా రాజ్‌కుమార్



ములుగు కలెక్టరేట్, ఆగస్టు 20: బీజేపీ జిల్లా కోశాధికారిగా ములుగు జిల్లా కేంద్రానికి చెందిన గంగాశెట్టి రాజ్‌కుమార్ ఎంపికయ్యారు. ఈమేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కోశాధికారిగా ఎన్నుకున్నందుకు పార్టీ జిల్లా అధ్యక్షుడితోపా జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

వరి పంటను రక్షించాలి : సీపీఎం

గోవిందరావుపేట, ఆగస్టు 20: మండలంలోని లక్నవరం సరస్సు ఆయకట్టు పరిధిలోని నర్సింహులు, రంగాపూర్, శ్రీరాంపతి, కోటకాల్వల కింద ఎండిపోతున్న వరిపంటను రక్షించాలని సీపీఎంపార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన ఆధ్వర్యంలో నాయకులు, రైతులు మంగళవారం ఎండిపోతున్న వరిపంట పొలాలను సందర్శించారు. ఈసందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ లక్నవరం చెరువు కింద అధికారికంగా 8,700 ఎకరాలు సాగవుతుండగా అనధికారికంగా మరో రెండువేల ఎకరాలు సాగవుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ప్రధాన కాల్వలను ఏనాడు పట్టించుకోకపోవడంతో పూడిక పేరుకుపోయి ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయి చివరి ఆయకట్టు పొలాలకు అందడంలేదని అన్నారు. దీంతో రైతులు చందాలు వేసుకుని సాగునీరు అందిస్తున్నా చివరి ఆయకట్టుకు చేరడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాల్వల మరమ్మతుకు రూ.10 లక్షలు కేటాయించాలని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పొదిళ్ల చిట్టిబాబు, నాయకులు తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్, కడారి నాగరాజు, సోమ మల్లారెడ్డి, కొట్టె కృష్ణారావు, సప్పిడి ఆదిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కార్మికురాలిపై దాడిని ఖండిస్తున్నాం

మావోయిస్టు కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్

కాకతీయఖని, ఆగస్టు 20: ఆర్జీ-1లో పనిచేస్తున్న మహిళా కార్మికులరాలిపై ఏఐటీయూసీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని భారత కమ్యూనిస్టు(మావోయిస్టు) పార్టీ సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణిలో పురిషాధిక్యాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. మహిళా కార్మికురాలు స్వప్న పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో మహిళా కార్మికుల సంఖ్య పెరుగుతోందని, వారిని సాటి కార్మికులుగా చూడలేక అధికారులకు, యూనియన్ నాయకులు అడుగడుగునా అవమానాలకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. మహిళా కార్మికులను వేధిస్తున్న వారికి మద్దతిస్తున్న యూనియన్ నాయకులు, సింగరేణి అధికారులు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

మెడికల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల నిరసన

చిట్యాల, ఆగస్టు 20: వైద్యశాఖలో పని చేస్తున్న సెక్యూరిటీ, కంప్యూటర్ ఆపరేటర్లు, శానిటేషన్, డ్రైవర్లు, ఎలక్ట్రీషియన్, ఇతర కార్మికులకు ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వం నేరుగా వేతనాలు అందించాలని మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కమిటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్కూరి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ఆస్పత్రిలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ వసీం ఖాన్ మూడు నెలల వేతనాలు అందక కుటుంబ పోషణ భారమై మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. తోటి కార్మికుడి మృకి సంఘీభావం తెలిపి నివాళ్లు అర్పించారు. ఏజెన్సీల ఆధీనంలో పని చేస్తున్న కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసి ప్రతి నెల 5లోగా వేతనాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వివేక్, హెడ్ నర్సు విజయకుమారి, సంఘం బాధ్యులు కిషోర్, కవిత, రాజమౌళి, కృష్ణ, స్వామి, రమణ, కోమల, రాజేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

గనిని తనిఖీ చేసిన డీడీఎంఎస్



ఏరియా సింగరేణి అధికారులతో డీడీఎంఎస్ నాగుల్ మీరా

కాకతీయఖని, ఆగస్టు 20: సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-5వ గనిని డీడీఎంఎస్ (ఎలక్ట్రికల్) ఎస్.కె.నాగుల్ మీరా మంగళవారం తనిఖీ చేశారు. గనిలోకి దిగి పని స్థలాలను పరిశీలించారు. ఎలక్ట్రికల్ పరికరాలను, పనివిధానాలను, ప్రమాదాలు జరగ కుండా తీసుకుంటున్న జాగ్రత్త చర్యలను గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్‌తో పనిచేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం గని ఆవరణలో మొక్క నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు వెంకటరమణ, జీఎల్ ప్రసాద్, సారంగపాణి, చంద్రశేఖర్‌రావు, రమేష్, అభిషేక్ పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

మొగుళ్లపల్లి, ఆగస్టు 20: మండలంలోని మూడు గ్రామాల్లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం వేర్వేరుగా వైద్యశిబిరాలు జరిగాయి. మండలంలోని కొర్కిశాల మోడల్‌స్కూల్‌లో డాక్టర్ నాగరాణి, మొట్లపల్లిలో డాక్టర్ యాస్మీన్, దుబ్యాలలో డాక్టర్ విద్యాసాగర్ పాల్గొని ప్రజలు, విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పలువురు జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. ఈసందర్భంగా డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ అధిక వర్షాలు కురవడం వల్ల మలేరియా, డెంగీ, చికున్‌గున్యా, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఇందు కోసం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. వైద్యులు నవత, వాణి, స్టాఫ్‌నర్సులు సరిత, కల్పన, హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి, ల్యాబ్ టెక్నీషియన్ సంపూర్ణ, సిబ్బంది శ్రీను, జ్యోత్స్న, ఏఎన్ఎంలు శ్రీలత, సులోచన, భాను, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

1001 వడలతో ఆంజేయస్వామికి అలంకరణ



1001 వడల మాలలతో అలంకరించిన ఆంజనేయస్వామి

కాటారం, ఆగస్టు 20: మండలంలోని కాటారం భక్తాంజనేయ స్వామికి మంగళవారం 1001 వడలతో ప్రత్యేకంగా విశేష అలంకారం చేసి పూజలు చేశారు. శ్రావణమాసం తృతీయ మంగళవారాన్ని పురస్కరించుకుని అయ్యప్ప ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బచ్చు అశోక్, లలిత దంపతులు, రంజిత్, హర్షిణి దంపతులు 1001 వడలతో మాలలు తయారుచేసి ఆంజేయ స్వామికి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు నిఖిల్ ప్రత్యేక అభిషేకాలు జరపగా హనుమాన్ దీక్షాపరులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని మొక్కుకున్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి





మంగపేటలో రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న సూర్య తదితరులు, ములుగులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు

ఏటూరునాగారం, ఆగస్టు 20: దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, యూత్ బ్లాక్ అధ్యక్షుడు వసంత శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్డీ. ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్నఎల్లయ్య, యూత్ ప్రధాన కార్యదర్శి ఎమ్డీ. గౌస్ పాషా, సీనియర్ నాయకులు కె. రంజీత్, ఈసం నర్సయ్య, సరికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● మంగపేట: రాజీవ్‌గాంధీ జయంతిని మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగపేటలోని రైతువేదిక భవనంలో జరిగిన కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య హాజరయ్యారు. రాజీవ్ చిత్రటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. యువజన కాంగ్రెస్ ములుగు జిల్లా ఇన్‌చార్జి మహ్మద్ ఇస్సార్‌ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైల జయరామిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షుడు పూజారి సురేందర్‌బాబు, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్యగౌడ్, అనుబంధ సంఘాల నాయకులు ఆదినారాయణ, చాద మల్లయ్య, హిదాయతుల్లా, లోక్ సత్యంయాదవ్, చౌలం వెంకటేశ్వర్లు, పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, కొమరం బాలయ్య, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

● ములుగు కలెక్టరేట్ : ములుగులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎమ్డీ.చాంద్‌పాషా ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, నాయకులు బానోత్ రవిచందర్, బైరెడ్డి భగవాన్‌రెడ్డి, నామ కరమ్‌చంద్‌గాంధీ, నల్లెల భరత్, బండి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన ఉద్యోగుల కమిటీ ఎన్నిక

ములుగు కలెక్టరేట్, ఆగస్టు 20: సేవాలాల్ సేన జిల్లా ఉద్యోగుల నూతన కమిటీని మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రాంబాబు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కమిటీ జిల్లా అధ్యక్షుడిగా పోరిక సునీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పాడ్య కుమార్‌కు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, ప్రేమ్‌చందర్, పోరిక రాహుల్, భూక్య జంపన్న, సంతోస్, జరుపుల పవన్, చంటి, పాడ్య రమేష్, శ్రీనివాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజీకి కొనసాగుతున్న వరద

మహదేవపూర్ రూరల్, ఆగస్టు 20 : కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధానమైన మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం కొనసా గుతోంది. మంగళ వారం బ్యారేజీలోకి 2.02 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 85 గేట్లను ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు పంపిసున్నారు. బ్యారేజీ వద్ద గోదావరి 3.10 మీటర్ల ఎత్తులో ప్రవహి స్తోంది. అన్నారం బ్యారేజీకి 2వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 66గేట్లను ఎత్తి, వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు పంపిస్తున్నారు.



WANTED TEACHERS

★ Telugu 1st To 8th Class P.E.T. (Un Married) New Vision High School, Near Girnibavi (Vill) Laknepally (Mdl), Narsampet. Dist Wgl Cell : 9550633624, 9849464761

AJW-188277

WANTED

★ గత 10 సం॥లుగా నగరంలో ఉన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలో వాచ్‌మెన్-క్లీనర్‌గా పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. (నివాస వసతి కలదు) మగవారికి బైక్ డ్రైవింగ్ వచ్చి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండవలెను. అడ్రస్ : VJL IT AUGMENTS PVT.,LTD. సంతోషిమాత గుడి వెనుక, హంటర్ రోడ్, వరంగల్. సెల్ : 9849404363

AJW-199162

సాయి సేవా ట్రస్టు (వృద్ధాశ్రమము)

★ హన్మకొండ, వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత 10 సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. దయచేసి సం.ప్ర॥ 9848444020, 9110551507

AJW-188437

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: చార్‌ధామ్ 20/9 రూ.30 వేలు, నేపాల్ ముక్తినాథ్ 14/10 రూ.33 వేలు, కార్తీకం కాశీ 6/11 రూ.17500/-, రామేశ్వరం 25/11 రూ.18500/- సంప్ర: 9908844377

AJH-4264

PLOT FOR SALE

★ HYD, ఇబ్రహీంపట్నం, జనహర్ష ఎస్టేట్స్‌లో 200 చ॥గ॥ మరియు చర్లపటేల్‌గూడలో పవిత్ర భూమి రియల్ ఎస్టేట్స్‌లో 200 చ॥గ॥ల ప్లాటు అమ్మబడును. సం.ప్ర॥ 8374785027

AJW-199015

PLOTS FOR SALE

★ ములుగురోడ్డుకు దగ్గరలో ఆరేపల్లి NSR ప్రతిమా హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో & 30 KM లోపు గల ప్లాట్లు మరియు భూములు కొనబడును మరియు అమ్మబడును. సం.ప్ర॥ 9281141001

AJW-3939

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.

AJW-199060

సిద్ధివినాయక వాటర్ ప్రూఫింగ్

★ మీ ఇల్లు కారుతుందా ! స్లాబ్ లీకేజీ, గోడ చెమ్మలు, గోడ క్రాకులు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న బాత్ రూమ్ లీకేజీలు బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం.ల గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సంప్ర: 7989775119

AJH-002574

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు **రూ. 250/-** మాత్రమే. అదనపు లైనుకు **రూ. 45/-**

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ 9985400013 8978510273

వరంగల్ 9985406150 9985408173

జనగామ 9866431354

మహబూబాబాద్ 9985418040

తొర్రూర్ 9985418040

నర్సంపేట 9985418040

భూపాలపల్లి 9985401232

పరకాల 9985401232

షరతుల్లేని రుణమాఫీ చేయాలి

రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన



నిరసన తెలుపుతున్న రైతులు

ఏటూరునాగారం, ఆగస్టు 20: అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం రాష్ట్రంలోని రైతులం దరికీ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీని ఎలాంటి షరతుల్లేకుండా వర్తింపజే యాలని రైతు సంఘం జిల్లా నాయకుడు వడకాపురం సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ రూ. రెండు లక్షల రుణమాఫీపై ఉన్న అప్పును ముందుగా బ్యాంకుకు చెల్లిస్తే రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయ అధికారులు అంటున్నారని తెలిపారు. ప్రస్తుతం పెట్టుబడి సమయంలో రైతులు నానాతంటాలు పడుతున్నారని, ఈ నేపథ్యంలో ముందస్తుగా చెల్లింపులు కష్టమని అన్నారు. ప్రభుత్వం ఎలాంటి షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సిద్ధబోయిన రాంబాబు, ఎస్.కె. ఖసీం, మాజీ ఎంపీపీ ఎస్.కె. ఫత్తే మమ్మద్, ఎమ్డీ. యాకూబ్, లక్కర్స్ పరమేశ్వర్, బుజేటి వెంకన్న, ఎలకపల్లి శ్రీను, ఎస్.కె.పాషా, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మౌనదీక్ష



మౌనదీక్ష చేస్తున్న వెంకటేశ్వర్లు దంపతులు

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 20: మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మున్నూరుకాపు సంఘం భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి ధనపనేని వెంకటేశ్వర్లు దంపతులు మంగళవారం మండల కేంద్రంలోని తమ స్వగృహంలో మౌనదీక్ష చేపట్టారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ నిధులు వెచ్చించి కమిటీలు వేయాలన్నారు. ప్రతి ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో మున్నూరుకాపు కార్పొరేషన్‌కు రూ.15వేల కోట్లు కేటాయించాలని, జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఆదివాసీ నవ నిర్మాణసేన రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహమూర్తి

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 20: ఏటూరునాగారం మండల కేంద్రంలో ఎట్టి ప్రకాశ్ నివాసాన్ని తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ నవ నిర్మాణసేన రాష్ట అధ్యక్షుడు కొర్సా నర్సింహమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారుల ఒత్తిడి వల్లనే ప్రకాశ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తంచేశారు. ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ఆదివాసీలపై అక్రమ కేసులు పెట్టకుండా జిల్లా మంత్రి చూడాలని, వారి భూముల విషయంలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 20: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని వైద్యాధికారి స్నేహ అన్నారు. మండలంలోని రామచంద్రాపురం, పాత్రాపురం, నూగూరు, ఆలుబాక గ్రామాల్లో మంగళవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె గ్రామస్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. పలువురి నుంచి రక్త నమూనాలు సేకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిబిరాల్లో వైద్యాధికారి జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గుంతలు

మల్హర్, ఆగస్టు 20 : మండలంలోని కొయ్యూర్ నుంచి కాటారం వెళ్లే ప్రధాన రహదారి (బలుసులవాగు)పై ఉన్న కల్వర్టుపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. రెండు చోట్ల పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వర్షం పడ్డ సమయంలో నీరు నిల్వడం వల్ల అవి ఏర్పడక వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఈ మార్గం మీదుగా వందల సంఖ్యలో వాహనాలు నడుస్తుంటాయి. దీంతో ప్రమాదం సంభవించే అవకాశం ఎక్కువగా ఉంది. అధికారులు స్పందించి గుంతలను పూడ్చి వేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.



ప్రమాదకరంగా ఉన్న గుంతలు

రుణమాఫీ సహాయక కేంద్రాన్ని వినియోగించుకోవాలి

వెంకటాపూర్(రామప్ప), ఆగస్టు 20: మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం నిర్వహించే రుణమాఫీ సహాయక కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మడూరి శైలజ కోరారు. మండలంలోని పాలంపేట గ్రామంలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమం జరగగా ఆమె పాల్గొని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు సునీల్‌కుమార్, మహిపవన్, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో ప్రమోషన్లు

కాటారం, ఆగస్టు 20: కాటారం విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో పలువురు జూనియర్ లైన్‌మెన్లు అసిస్టెంట్ లైన్‌మన్లుగా ప్రమోషన్ పొందారు. ఐదు మండలాల పరిధిలో 18 మంది జేఎల్ఎంలు... ఏఎల్ఎంలుగా ఉద్యోగోన్నతి సాధించారు. కాటారం సెక్షన్‌కు చెందిన ఆకు తోట రమేష్, పసునూటి శ్రీకాంత్, చీద్రపు శ్రీనివాస్‌తో పాటు మహదేవపూర్ నుంచి ఆరుగురు, మహాముత్తారం నుంచి ఐదుగురు, పలిమెల, కొయ్యూరు సెక్షన్ల పరిధిలో ఇద్దరు చొప్పున ఉన్నారు. మహాముత్తారం, పలిమెల సెక్షన్లలో లైన్‌మన్లుగా పని చేస్తున్న పెద్దపల్లి మహేష్, కుమార్ లైన్ ఇన్‌స్పెక్టర్లుగా ప్రమోషన్ పొందారు.